

## సురక్షితమైన ప్రాంతాలకు
# తరలించండి

వరద సంబంధిత ఫిర్యాదుల కొరకు ప్రత్యేక కంట్రోల్ రూమ్

24x7 అందుబాటులో ఉంచండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

2 లో

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 20 అక్టోబర్ 2024 పేజీలు 8

# నీతులు చెప్పడం హాస్యాస్పదం

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ : మద్యం, ఇసుకలో దోపిడీ అంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు... పారదర్శకంగా జరిగిన మద్యం విధానంపై విమర్శలు సిగ్గు చేటని, ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి మద్యాన్ని దోచుకోవడం నిజం కాదా అన్నారు. ఎస్ఈబీ పేరుతో అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా- తయారీ నుండి రిటైల్ అమ్మకాల వరకు అన్ని వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ షాపుల పేరుతో దోచుకున్నది నిజం కాదా,ఎప్పుడూ లేని విధంగా 2019-24మధ్య అక్రమ మద్యం రవాణా కేసులు ఎందుకు

మిగతా 2లో



# జీవితాలు
## పాడు చేసుకోవద్దు

జిల్లా జడ్జి జస్టిస్ అరుణ సారిక



**మొవ్వ (అక్టోబర్ 19) మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలు పాడు చేసుకోవద్దని జిల్లా న్యాయ సాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జస్టిస్ అరుణ సారిక యువతకు పిలుపు నిచ్చారు. జాతీయ న్యాయ సాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలన యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నల్సా2015-2016 పథకాల అంశాలపై శనివారం మండల కేంద్రమైన మొవ్వ శ్రీ క్షేత్రయ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన నూతన తరహా న్యాయ సేవలు శిబిరంలో జిల్లా జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత మద్యం మాదకద్రవ్యాలు బారినపడి తమ జీవితాలు పాడు చేసుకుంటున్నారని తద్వారా సమాజంలో రుగ్మతలు పెరిగిపోయాయి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని వారి ప్రవర్తనను గమనిస్తూ మంచి మార్గంలో పయనించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు వల్ల కలిగే దుష్ప్ర

7లో..

## నిత్యావసర వస్తువులు పక్కదారి పడితే
# కఠిన చర్యలు



రేషన్ డీలర్ల నియామకల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్, కందిపప్పు, ఉల్లి విక్రయాలు

ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

2

ఉద్యోగుల జీపీఎఫ్, సరెండర్ లీవ్ వంటి

# పెండింగ్ బకాయిలు చెల్లించండి

పీఆర్సీ కమిషన్ తక్షణమే నియమించాలి

ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్

2





(మొదటిపేజీ తరువాయి)

## సురక్షితమైన ప్రాంతాలకు తరలించండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద హెచ్చరికల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నట్టు ప్రజలు తమ ఫిర్యాదులను అంద చేయవచ్చని, లోతట్టు ప్రాంత ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రివర్ కన్సర్వేటర్ కృష్ణ సెంట్రల్ డివిజన్ విజయవాడ వారి సమాచారం మేరకు ప్రకాశం బ్యారేజ్ లో ప్రస్తుతం నీటిమట్టం 57,500 క్యూ సెక్కూ ఉండగా, పులిచింతల ప్రాజెక్టు డ్యాం నీటిమట్టం లక్ష క్యూసెక్కులకు పెరగగా, అందుకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజ్ నీటిమట్టం కూడా శనివారంకి లక్ష క్యూసెక్కులకు పెరిగే అవకాశాలు ఉన్నందున కృష్ణానది పర్వాహిక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు ఈ సందర్భంగా శాఖధిపతులతో మాట్లాడుతూ వరద హెచ్చరిక సంబంధించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతిక్షణం అప్రమత్తంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. వరదల సంబంధించి ప్రజలు ఎటువంటి సాయం కావాలన్నా, ఫిర్యాదులు ఉన్న 8181960909 నంబర్కు వాట్సాప్ ద్వారా తెలుపవచ్చని, 0866-2427485, 0866-2424172 నంబర్లకు కాల్ చేయవచ్చని కమిషనర్ తెలిపారు.

## నీతులు చెప్పడం హాస్యాస్పదం



నమోదయ్యాయి. వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి ఇప్పుడు నీతులు చెప్పడానికి సిగ్గు పడాలి. మన రాష్ట్రంతో పోలిస్తే పొరుగు రాష్ట్రాల్లో ఎందుకు అంతా ఆదాయం తేడా వచ్చిందో సమాధానం చెప్పగలరా, రాష్ట్ర ఖజానాకు ఆదాయం తగ్గించి.నీ కొంప ఆదాయం పెంచుకోవడం నిజం కాదా, పొరుగు రాష్ట్రాల్లో ఉన్న, దేశ వ్యాప్తంగా ఉన్న మద్యాన్ని ఏపీలో అందుబాటులో ఉంచేలా పాలసీ తీసుకొచ్చాం. రూ.99 కే క్వార్టర్ మద్యం అందించే ప్రయత్నం చేస్తున్నాం.- రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ వేసి ధరల్ని నిర్ణయించబోతున్నాం. ఇప్పుడు నీతులు చెప్తున్న జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన మద్యం అక్రమాలపై చర్చకు సిద్ధమా- త్వరలోనే కల్లు గీత కార్మికులకు కేటాయించిన షాపులకు త్వరలోనే దరఖాస్తులు పిలుస్తాం అత్యంత పారదర్శకంగా మద్యం షాపులు కేటాయింపు జరిగింది. ప్రభుత్వంపై నమ్మకంతో 89,882మంది దరఖాస్తు చేసుకున్నారు. షాపులు ఏర్పాటు చేశారు. రీహాబిలిటేషన్ కోసం అదనంగా 2% సెస్ అమలు చేస్తున్నాం. ఆదాయం పోయిందనే బాధతో జగన్ రెడ్డి దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరు. గుర్తుంచుకోండి అని.ఇసుక మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకొని దోచుకున్న ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది.జగన్ రెడ్డి ఇసుక మాఫీయా కారణంగా 70మంది భవన నిర్మాణ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.వెయ్యి కోట్లకు పైగా ప్రజా ధనాన్ని జగన్ బినామీ కంపెనీలతో దిగమింగారు.మీ అక్రమ తవ్వకాల కారణంగానే ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా విధించింది, ఉన్నతాధికారులకు చీవాట్లు పెట్టడం నిజం కాదా- రాష్ట్రంలో 130 ఇసుక రీచులు ఎందుకు మూతబడ్డాయో సమాధానం చెప్పాలి.అధికారంలోకి రాగానే జూలై 8 న ఉచిత ఇసుక పాలసీని ప్రకటించాం-అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలకు ఎన్జీటీ అడ్డుకోవడం వాస్తవం కదా- ఐదేళ్ల పాలనా కాలంలో ఏ రోజైనా అందుబాటులో ఉన్న ఇసుక వివరాలు బయట పెట్టారా? విలువలు వదిలేసి రాజకీయం చేయడం అలవాటుగా మారిపోయింది.ఆన్లైన్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చి ఎవరైనా ఇసుక బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. ఎడ్లబళ్ళు, ట్రాక్టర్లతో ఉచితంగా ఇసుక తీసుకెళ్లొచ్చని నిర్ణయించాం.8 జిల్లాల్లో డీ సిల్టేషన్ కోసం అనుమతులు ఇచ్చి ఇసుక అందుబాటులో ఉంచాం.- ఓపెన్ టెండర్లపై కూడా జగన్ రెడ్డి విమర్శలు చేయడం సిగ్గు చేటు- ఐదేళ్లు వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదం- సీనరేజి వసూళ్లను కూడా ఉపసంహరించుకున్నాం. పారదర్శకత అంటే ఏంటో జగన్ రెడ్డికి కనీసం తెలుసా,వ్యవస్థల్ని చెప్పు చేతుల్లో పెట్టుకుని రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన జగన్ రెడ్డిని ప్రజలు బుద్ధి చెప్పారు- పొరుగు రాష్ట్రాలకు తరలించినా, బ్లాక్ మార్కెట్ సృష్టించినా తీవ్ర చర్యలు ఉంటాయని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. అని కొల్లు రవీంద్ర విమర్శించారు.

# నిత్యావసర వస్తువులు పక్కదారి పడితే కఠిన చర్యలు



**రేషన్ డీలర్ల నియామకల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్, కందిపప్పు, ఉల్లి విక్రయాలు**

**ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీచేసే నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించబోమని అక్రమలకు పాల్పడితే 6ఏ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలో నూతన రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్, కందిపప్పు, ఉల్లి విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణి డీలర్ల నియామక ప్రక్రియపై శనివారం ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ అధికారులతో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ప్రజాపంపిణి వ్యవస్థపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్డుదారులకు పంపిణి చేయాల్సిన నిత్యావసర వస్తువులను సకాలంలో ప్రతి ఒక్కరికి పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసర వస్తువులు పక్కదారి పడుతున్నట్లు గుర్తిస్తే ఉపేక్షించేది లేదని 6ఏ చట్టం ద్వారా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గత మూడునెలలలో నిత్యావసర వస్తువుల పంపిణిలో అవకతవకలకు పాల్పడిన వారిపై 6ఏ చట్టం కింద 54 కేసులను నమోదు చేయడంతో పాటు 627 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ అధికారులు వారి పరిధిలో రేషన్ దుకాణాలలో ప్రతి వారం తనిఖీలు నిర్వహించి రేషన్ దుకాణాల నిర్వహణపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణి వాహనాల (ఎండియు)లపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు సజావుగా పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్డుదారుల సౌకర్యార్థం 800 కార్డులు పైపడిన రేషన్ దుకాణాన్ని రెండు దుకాణాలుగా విభజించి రేషన్ పంపిణి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అదనంగా 82 రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్లను నియమించవలసి ఉందని ఇందుకు సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు వారి పరిధిలో ఏర్పాటు చేయనున్న కొత్త డీలర్ల నియామకానికి ఈ నెల 20న నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 5న వ్రాతపరీక్ష నిర్వహించడం జరుగుతుందని అనంతరం 7వ తేదీన మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులైన డీలర్ల నియామక ప్రక్రియ 12వ తేదీన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు జొన్నల పంపిణి**

నిత్యావసర సరుకుల పంపిణిలో భాగంగా రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు జొన్నల పంపిణికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా సంబంధిత అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ దుకాణాలలో కార్డుదారులకు బియ్యంతో పాటు మూడు కేజీల వరకు జొన్నలను ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు వారి అభిరుచి మేరకు బియ్యానికి బదులు మూడు కేజీల వరకు జొన్నలు ఉచితంగా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు.

జొన్నల పంపిణీకి అవసరమైన ఇండెం ట్లు డీలర్ల నుంచి సేకరించి పంపిణికి సిద్ధం చేసేలా చర్యలు తీసుకో వాల న్నారు. బహిరంగ మార్కెట్లలో నిత్యావసర సరుకుల ధరలను నియం త్రించ డంలో భాగంగా జిల్లాలోని అన్ని రైతు బజార్లలో వంట నూనెలు, కందిప ప్పు, ఉల్లి, అందుబాటులో ఉంచి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు విక్రయించేలా చర్య లు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో రూ.125 ధర ఉన్న పాముయిల్ ను 110 రూపాయలకు, 135 రూపాయల ధర ఉన్న సన్ ఫ్లవర్ ఆయిల్ను 124 రూపాయలకు, కిలో 150 రూపాయలకే కందిపప్పు వినియోగదారులకు విక్రయించేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, డిఆర్వో వి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ శుభం, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డీఎస్వో పాపారావు, ఆర్డీవోలు కె. చైతన్య, మాధురి, మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జీపీఎఫ్, సరెండర్ లీవ్ వంటి పెండింగ్ బకాయిలు చెల్లించండి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, గత ఐదు సంవత్సరాలుగా చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోనేల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జేఏసీ/ఎన్జీజివో సంఘ పిలుపుమేరకు వరద బాధితుల సహాయార్థం 120 కోట్ల రూపాయల పైగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించిన ప్రతి ఉద్యోగిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ కార్యవర్గ సమావేశం శనివారం ఎన్జీవో హోమ్లో నగర అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెట్టడంతో పాటు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో పూర్తి అలసత్వాన్ని ప్రదర్శించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆరు విడతల కరువు భత్యం బకాయిలు, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించక పోగా ఉద్యోగుల జిపిఫ్, ఎపిజిఎల్ఐ ఖాతాలలో దాచుకున్న సొమ్ము నుండి రుణాలను మంజూరు చేయడం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపడంతో ఉద్యోగులు అసహనానికి గురయ్యారన్నారు. గత మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు జరగలేదన్నారు. గత ప్రభుత్వం దాదాపు 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఉద్యోగుల బకాయిలను పెండింగ్ లో పెట్టిందన్నారు. పీ ఆర్ సి, డిఏ బకాయిలు, సిపిఎస్ రద్దు పై ఉద్యమం చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ లపై నాలుగు వేల కేసులను బనాయించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ కేసులన్నిటిని రివ్యూ చేసి ఎత్తివేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని తెలియజేశారు. ఉద్యోగులు తాము దాచుకున్న జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ ఖాతాలో నుంచి రుణాలు మంజూరు కాక పెట్టుకున్న బిల్లులు పరిష్కారం గాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటిని నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తామని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్ష మేరకు ఏర్పడిన నూతన ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల పాటు జీతాలు, పెన్షన్ల చెల్లింపుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం ఒకటో తారీకునే జీతాలు, పెన్షన్లు చెల్లింపు చేయడం హర్షణీయమన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా కృషి చేస్తామన్నారు. పీఆర్సీ కమిటీకి కమిషన్ ను నియమించి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంలో ఉద్యోగులు మరింత సహకరించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో ఉద్యోగుల సభ్యత్వ నమోదు ఉద్యోగ సమాచారం చందాదారులను చేర్పించడం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాసాగర్ కార్యవర్గ సభ్యులకు సూచించారు. నగర శాఖ అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో విజయవాడ నగర శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా రాష్ట్ర సంఘ నాయకుల ఆదేశాలు సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేయడంలోను ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలోను నగర శాఖ తనదైన ముద్ర వేసుకుందన్నారు. ఉద్యోగుల సభ్యత్వ నమోదుపై ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందని నగరంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను ప్రత్యక్షంగా కలిసి సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది దాదాపు ఐదు వందల మందికి పైగా సభ్యత్వం పొందడం జరిగిందని వివరించారు. నగర శాఖలో పదోన్నతి వలన ఖాళీ అయిన కార్యదర్శి పదవికి కో ఆప్షన్ నిర్వహించి ఐటిఐ కళాశాలకు చెందిన ఇ. సాగర్ కార్యదర్శి పదవికి ఎంపికైనట్లు సివిఆర్ ప్రసాద్ తెలిపారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు పి. రమేష్, బి. సతీష్ కుమార్, ఐ టి ఐ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రమేష్ మాజీ అధ్యక్షులు ధర్మేంద్ర నగర కార్యవర్గ సభ్యులు షేక్. నాజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాసరావు, బి. రాజశేఖర్, వివి ప్రసాద్, బి. మధుసూదనరావు, డి. రాజచౌదరి, ఖాసీం సాహెబ్, ఎం. శ్రీనివాసరావు, కెఆర్ఎస్ గణేష్, పి. శ్రీనివాసరావు, జి. వరప్రసాద్, కె. శివ శంకర్, నాగరాజు, ఎం. రాంబాబు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం 2024 సందర్భంగా అవగాహన పెంపు



**విజయవాడ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేసే ఆర్థరైటిస్ అనేది నొప్పి, అసౌకర్యం, వైకల్యానికి ప్రధాన కారణంగా ఉంటోంది. ఏటా అక్టోబర్ 12న, ఆర్థరైటిస్‌తో జీవిస్తున్న వ్యక్తులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి మనం ప్రపంచ ఆర్థరైటిస్ డేని నిర్వహించుకుంటాం. ఈ సందర్భంగా విజయవా డలోని సాయి భాస్కర్ హాస్పిటల్ చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ నరేంద్ర రెడ్డి బుసి రెడ్డి సకాలంలో రోగనిర్ధారణ, మెరుగైన ఫలితాలకు దారి తీసే అవగాహనతో కూడిన చికిత్స ఎంపికల అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ సంవత్సరం థీమ్ 'అవగాహనతో కూడిన ఎంపికలు, మెరుగైన ఫలితాలు' అనేది తమ ఆరోగ్యం గురించి అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా వారికి జ్ఞానంతో సాధికారత కల్పించాల్సిన అవ సరాన్ని చాటిచెబుతుంది. ఆర్థరైటిస్‌ను అర్థం చేసుకోవడం ద్వారా మనం ముం దస్తుగా రోగనిర్ధారణ, మెరుగైన చికిత్స, మెరుగైన నిర్వహణ వ్యూహాలను ప్రో త్సహించగలం. అంతి మంగా అది, రోగులకు మెరుగైన ఫలితాలకు దారి తీస్తుంది.

**ఆర్థరైటిస్‌ను అర్థం చేసుకోవడం**

ఆర్థరైటిస్ అనేది కీళ్ల వాపును సూచిస్తుంది. 100 కంటే ఎక్కువ వివిధ కీళ్ల - సంబంధిత వ్యాధులు, పరిస్థితులను కలిగి ఉంటుంది. బాగా ఎక్కువగా వ్యాప్తిలో ఉన్న వాటిలో ఆస్టియోఆర్థరైటిస్ (ఓఏ), రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ), సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్ ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్క రకం కీళ్లను తనదైన రీతిలో ప్రభావితం చేస్తుంది. అది నొప్పి, వాపు, స్టిఫ్ నెస్ (బిగుసుకుపోవడం) మరి యు చలనశీలత తగ్గడానికి దారి తీస్తుంది. అందుకే ఇది రోగులకు ముందస్తు లక్షణాలను గుర్తిం చడం, వారి దీర్ఘకాలిక ఫలితాలను మెరుగుపరిచే అవగాహనతో కూడిన ఆరోగ్య సంరక్షణ ఎంపికలను చేయడాన్ని చాలా కీలకంగా మారుస్తుంది.

**ఆర్థరైటిస్ రకాలు, వాటి ప్రభావం**

**ఆస్టియో ఆర్థరైటిస్ (ఒఎ):** తరచుగా దీన్ని "అరుగుదల, తరుగుదల" కీళ్ళనొప్పులు అని పిలుస్తారు. ఒఎ అనేది కీళ్లలోని మృదులాస్థి కాలక్రమేణా క్షీణించడంతో అభివృద్ధి చెందుతుంది. దీని ఫలితంగా నొప్పి ఉంటుంది. కదలికలు నిరోధించబడుతాయి. ఇది సాధారణంగా మోకాలు, పిరుదు లు, చేతులు వంటి బరువును మోసే కీళ్లను ప్రభావితం చేస్తాయి .

**రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ):** ఇది ఒక ఆటో ఇమ్యూన్ డిజార్డర్. ఇందులో శరీర రోగనిరోధక వ్యవస్థ కీళ్లపై దాడి చేస్తుంది. అది దీర్ఘకాలిక మంట, కీలు దెబ్బతినడానికి దారితీసే అవకా శం ఉంటుంది. ఇది ప్రధానంగా చేతులు, కాళ్ళలో ఉన్న చిన్న చిన్న కీళ్లను ప్రభావితం చేస్తుంది, కాలక్రమేణా కీళ్ల వైకల్యాలకు కారణమవుతుంది.

**సోరియాటిక్ ఆర్థరైటిస్:** ఇది చర్మ పరిస్థితి సోరియాసిస్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఈ రకమైన ఆర్థరైటిస్ కీళ్ల నొప్పులు, స్టిఫ్ నెస్‌ను కలిగిస్తుంది, తరచుగా చర్మంపై దద్దుర్లు వస్తాయి.

**గౌట్:** కీళ్లలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు చేరడం వల్ల ఏర్పడే ఒక రకమైన ఇన్ఫ్లమేటరీ ఆర్థరైటిస్. సాధారణంగా బొటనవేలు, మోకాలు, చీలమండలను ప్రభావితం చేస్తుంది.

**అవగాహనతో కూడిన ఎంపికలు చేయడం**
**ముందస్తు రోగ నిర్ధారణ కీలకం**

ఈ సంవత్సరం థీమ్ ప్రధాన సందేశాలలో ఒకటి సత్వర డయాగ్నసిస్ యొక్క ప్రాధాన్యం. ఆర్థ రైటిస్‌ను ముందస్తుగా గుర్తించడం అనేది కీళ్లు మరింతగా దెబ్బ తినకుండా ఉండేందుకు, జీవిత నాణ్యతను మెరుగుపరిచేందుకు తోడ్పడుతుంది. అవగాహనతో కూడిన ఎంపికలు అనేవి కీళ్ల నొప్పులు, స్టిఫ్‌నెస్, వాపు, తగ్గిన చలనశీలత వంటి లక్షణాలను గుర్తించడంతోపాటు సకాలంలో వైద్య సలహా కోరడం లాంటివాటిని కలిగి ఉంటాయి.

ఆర్థరైటిస్ నిర్ధారణ అనేది తరచుగా వైద్యపరమైన మూల్యాంకనాలు, ఎక్స్-రేలు, ఎంఆర్ఐల వంటి ఇమేజింగ్ పద్ధతులు, ఇన్ఫ్లమేషన్ మార్కర్స్ ను గుర్తించేందుకు లేదా యూరిక్ యాసిడ్ స్థాయి లను కొలిచేందుకు ల్యాబ్ పరీక్షలు లాంటివాటిని కలిగిఉంటుంది. ఆర్ఏ వంటి ఇన్ఫ్లమేటరీ రకాలకు సంబంధించి తీసుకునే సత్వర జోక్యం తిరిగిసవరించలేని నష్టాన్ని నిరోధిస్తుంది. ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

## ఏవోఐలో విజయవంతంగా అత్యంత క్లిష్టమైన లారింజెక్టమీ శస్త్రచికిత్స



**మంగళగిరి మేజర్ న్యూస్ :** పునరావృత స్వరపేటిక క్యాన్సర్ (వాయిస్ బాక్స్ క్యాన్సర్)తో బాధపడుతున్న 47 ఏళ్ల వ్యక్తి అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏఓఐ)లో విజయవంతంగా చికిత్స పొందారు. క్యాన్సర్ చికిత్సలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ, డాక్టర్ ఇషాంత్ అయినపూరి, ఆయన బృందం ఈ శస్త్రచికిత్సను అత్యంత నైపుణ్యంతో విజయవంతంగా నిర్వహించింది. రోగి సాంబ శివరావు, 9 నెలల ముందు కీమో రేడియోథెరపీ పూర్తి కోర్సు చేయించుకున్నారు. పునరావృత, అత్యంత సంక్లిష్టమైన పరిస్థితితో రావటంతో, వైద్య బృందం ఈ సాల్వేజ్ శస్త్రచికిత్సను నిర్వహించింది. శస్త్రచి కిత్స చేసిన 40 రోజుల తర్వాత, రోగి యొక్క గాయం పూర్తిగా నయమైంది. స్పీచ్ ఫంక్షన్ ను పునరుద్ధరించడంలో సహాయపడటానికి ఆరు నెలల్లో వాయిస్ ప్రొస్థెసిస్ ప్రక్రియ ప్రణాళిక చేయబడింది. చికిత్స విజయవంతంగా నిర్వహిం చడం పట్ల సీటీఎస్ఐ-దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది, ఏఓఐ మంగళగిరి ప్రాంతీయ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి హర్షం వెలిబుచ్చారు. చికిత్స నిర్వ హించిన సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఇషాంత్ అయినపూరిని వారు అభినందించారు.

## అంగరంగ వైభవంగా అట్లతద్ది వేడుకలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరిస్తూ చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కాలేజీలో అట్లతద్ది పండుగ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉయ్యాలను ఏర్పాటు చేయటం జరిగింది. విద్యార్థుల కేరింతలతో కళాశాలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రోన్ సమ్మిట్‌లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, అక్టోబర్ 22,2024 న పునమి ఘాట్, బబ్బురి గ్రౌండ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న డ్రోన్ సమ్మిట్లో జరగబోవు డ్రోన్ షో ఏర్పాట్లను పరిశీలించారు. కృష్ణానది తీరంలో డ్రోన్ షో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు. ఘట్ల వద్ద ఉన్న రైలింగ్ లను సరి చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు, మొక్కలు నాటే అవకాశం ఉన్న ప్రదేశాలలో మొక్కలను నాటి హరితాన్ని పెంచాలని హార్టికల్చర్ విభాగాన్ని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, జాయింట్ డైరెక్టర్ అమృత్, పి ఓ యూ సి డి ఇంచార్జ్ డాక్టర్ లత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సీపీ ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో శనివారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 5 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున 12 మందికి ఒక్కొక్క రికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## 'మెట్రో - ఫెస్టివ్ గిఫ్ట్'తో మెట్రో క్యాష్ అండ్ క్యారీ రెండు దశాబ్దాల వేడుకలు




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రము ఖ సంఘటిత హోల్‌సేలర్, ఫుడ్ స్పెషలిస్ట్ అయిన మెట్రో క్యాష్ అండ్ క్యారీ, భారతదేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించి విజయవంతంగా 21 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిన్న, స్వతంత్ర వ్యాపారాల కోసం తన 21వ పండుగ ఆఫర్ 'మెట్రో - ఫెస్టివ్ గిఫ్ట్'ను ప్రారంభించింది. దేశంలోని అన్ని మెట్రో హోల్‌సేల్ దుకాణాల్లో ఇది అందుబాటులో ఉం టుంది. ఈనెల 1న ప్రారంభమై నవంబర్ 3 వరకు 35 రోజుల పాటు జరిగే ఈ వేడుకలో ప్రత్యేక పండుగ బహుమతుల ఆఫర్‌లను పొందవచ్చు. ఇది అధికారికంగా కొనసాగుతుంది. మెట్రో హోల్‌సేల్ స్టోర్‌లు కాకుండా, ప్రత్యేకమైన బహుమతి ఆఫర్‌లు, డీల్‌లను మెట్రో వెబ్‌సైట్, మెట్రో హోల్‌సేల్ యాప్‌లో కూడా పొందవచ్చు.

## టొయోటా నుంచి గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్, టొయోటా గ్లాంజా యొక్క 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. కస్టమర్‌లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్ ఫిట్టెడ్ టొయోటాజెన్యూన్ యాక్సెసరీ (టిజిఏ) ప్యాకేజీలను ఆస్వాదించవచ్చు, ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, పనితీరు, సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్, అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత ఎడిషన్ టొయోటా గ్లాన్జారూ.20,567 విలువైన13 ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీతో వస్తుంది.

## 400 మంది సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ విద్యార్థులకు ఫ్యూచర్-టెక్ స్కిల్స్ సర్టిఫికెట్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** సామ్‌సంగ్ ఇండియా యొక్క ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ ప్రోగ్రాం, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్, ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలోని గౌతమ బుద్ధ విశ్వవిద్యాలయంలో 400 మంది విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సును ముగించింది. ఇది దేశానికి బలమైన భాగస్వామిగా ఉండాలనే బ్రాండ్ నిబద్ధతను పునరుద్ఘాటించింది. దేశంలోని యువతను నైపుణ్యం అందించటం, డిజిటల్ ఇండియాను శక్తివంతం చేయడం అనే మిషన్‌లో భాగంగా ప్రభుత్వంతో కలిసి పని చేస్తోంది. గౌతమ్ బుద్ధ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఆర్.కె. సిన్హాతో పాటు సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు హాజరైన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## రూ. 18,999 ధరలో గెలాక్సీ ఏ16 5జి




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, భారతదేశంలో గెలా క్సీ ఏ16 5జిని విడుదల చేసింది. రూ.18,999ల సరసమైన ధరలో వినియోగదారులకు అద్భుతమైన ఆవిష్కరణలను అందజేస్తూ, ఆరు తరాల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఆరేళ్ల భద్రతా నవీకరణలను అందిం చడం ద్వారా మధ్య శ్రేణి స్మార్ట్‌ఫోన్‌ల కోసం కొత్త ప్రమాణాన్ని గెలాక్సీ ఏ16 5జి నిర్దేశించనుంది. సామ్‌సంగ్ గెలాక్సీ ఏ16 5జి రెండు వేరియంట్‌లలో లభిస్తుంది. గోల్డ్, లైట్ గ్రీన్, బ్లూ బ్లాక్ వంటి అధునాతన రంగుల్లో రిటైల్ స్టోర్‌లు, సామ్‌సంగ్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంటుంది.



దేవాలయ పరిధిలో ఏర్పాటు చేసిన

## మద్యం షాపును తొలగించాలి

**నందిగామ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** పట్టణంలో పాత బస్టాండ్ లో నూతనంగా మద్యం షాపును శుక్రవారం ప్రారంభించడంతో అడ్డుకున్న దేవాదాయ శాఖ అధికారులు రాత్రి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాపును మూయించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే దేవాదాయ శాఖ నిబంధనలను విరుద్ధంగా వారి ఆదేశాలను భేఖాతర్ చేస్తూ హెచ్చరిక బోర్డును తొలగించి నేడు ఉదయం నుండి మద్యం దుకాణాన్ని ప్రారంభించారు. మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయమై శనివారం నాడు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పిర్యాదు చేశారు. వారిలో నియోజకవర్గ ఇంచార్జి తొర్లికొండ సీతారామయ్య,కేదారేనాథ్ శర్మ, సాంబశివరావు, మునగంటి కామేశ్వరరావు, మొదలగు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా జాతీయ సేవా పురస్కారానికి శిఖా శాంసన్ ఎంపిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మదర్ తెరిసా జాతీయస్థాయి సాంఘిక సేవ పురస్కారానికి హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేబి బాబు తనను ఎంపిక చేసినట్లు వైద్య ఉద్యోగి అవార్డు గ్రహీత శిఖా శాంసన్ శనివారం పల్నాడు జిల్లా క్రోసూరులో తెలిపారు దశాబ్దాల కాలంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్న ప్రముఖులకు సామాజిక సేవకులకు హెల్ప్ ఫౌండేషన్ సంస్థ గుర్తించి వారి సేవలకు ప్రతిఫలముగా జాతీయ స్థాయి పురస్కారాలు ఈ నెల 20వ తేదీ ఆదివారం సత్తనపల్లి ఐఎంఎం హాల్ లో ప్రధానం చేయనున్నట్లు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.వి బాబు పేర్కొన్నారు ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ తన దేశం కానీ దేశానికి వచ్చి భారతదేశాన్ని మాతృదేశంగా భావించి తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం ఇచ్చి దేశానికి విలువైన సేవ వైద్య పరంగా, విద్యాపరంగా సేవలందించిన విశ్వమాత మహనీయురాలు మదర్ తెరిసా పేరు మీద విశిష్ట సేవ పురస్కారానికి నన్ను ఎన్నుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శాంసన్ కు శ్రేయోభిలాషులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉదయభానుకు తంబళ్లపల్లి రమాదేవి సన్మానం



**నందిగామ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సామినేని ఉదయభానును నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నందిగామ నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు, మండల నాయకులు. ఆదివారం నాడు అంబారుపేట లో జనసేన పార్టీ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం యొక్క పోస్టర్ను ఆవిష్కరించారు. అంబారు పేట గ్రామ జనసేన నాయకులు నిర్మించిన జనసేన పార్టీ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుని మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండలాధ్యక్షులు కుడుపుగంటి రామారావు, నందిగామ పట్టణ అధ్యక్షులు తాటి శివకృష్ణ చందర్లపాడు మండల అధ్యక్షులు వడ్డేల్లి సుధాకర్ వీర్లపాడు మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు, కంచికచర్ల మండల అధ్యక్షులు నాయిని సతీష్, చందర్లపాడు ఉపాధ్యక్షులు శ్రీపురం శెట్టి నాగేంద్ర ఎర్రబడి సురేష్, నియోజకవర్గ నాయకులు సూర సత్యనారాయణ కునికనపాడు సర్పంచ్ బండారుపల్లి సత్యం, దేవి రెడ్డి శ్రీనివాస్, పసుపులేటి గోపి చిల్లా శివయ్య తదితరులు పాల్గొన్నారు..

# పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి జనసేన పార్టీ, బిజెపి పార్టీ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం బలపరిచి అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇండస్ట్రీయల్ ఏరియా (ఐ డి ఏ) లోని పెద్ద పెద్ద పరిశ్రమల్లో ఉన్న గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన వారందరినీ కలిసి పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించుకోవాలని ప్రతి ఒక్కరికి ఓట్లు నమోదు పత్రాన్ని ఫామ్ 18 అందజేస్తూ మాజీ మంత్రి అయినా ప్రస్తుతం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ – 3 ఇంచార్జి రెంటపల్లి శ్యామ్, మైలవరం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు బూరుసు శివ, టి ఎన్ టి యు సి ఎన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి పళ్లెం సుబ్బారావు కలసి కొండపల్లి ఐడియా లో ఉన్న చార్మినార్ కంపెనీ, అమెజాన్ కంపెనీ, నిఫ్టీ ల్యాబ్, గోద్రెజ్ కంపెనీ, జిఎంకే ల్యాబ్, ఆయిల్ సెక్టార్ కంపెనీలను, గ్యాస్ సెక్టార్ కంపెనీలను, ఇతర కంపెనీ లలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను, కార్మికులను, కంపెనీ యజమానులను, అధికారులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ ఆపైన చదివిన ప్రతి ఒక్కరూ మీ ఓటును 2024 నవంబర్ 6వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని అందుకు కార్మిక నాయకులుగా మేము మీకు సహకరిస్తామని ఫామ్ 18 లో మీ యొక్క వివరాలు పూరించి దానికి మీ ఓటు కార్డు నకలు, ఆధార్ కార్డు నకలు, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన సర్టిఫికెట్ నకలు, ఒక పాస్పోర్ట్ ఫోటో జత చేసి మాకు ఇచ్చినట్లయితే మేము మీ ఓటును నమోదు చేయించగలము అని వారికి తెలియజేయడం జరిగింది. ఈరోజు ఈ కార్యక్రమానికి సహకరించిన కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ యాజమాన్యం పెద్దలందరికీ పేరు పేరునా తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తరపున హృదయపూర్వక ధన్యవాదములు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

## గొర్రెలకు నట్టల మందు పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండలం చిట్టు గూడూరు గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ నరసింహులు. పర్యవేక్షణలోజిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ నరసింహులు పర్యవేక్షణలో గొర్రెలకు నట్టల ముందు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్టి గూడూరు సర్పంచ్, పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వరద సహాయం అందించండి

### దళితుల పెన్షన్లు తీయకండి





**కంచికచర్ల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** మండలంలో వరద ముప్పు కు గురైన 9 గ్రామాలకు నష్ట పరిహారం తక్షణమే అందించాలని జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి డిమాండ్ చేశారు. శనివారం జడ్పిటిసి ప్రశాంతి వరద సహాయం అందించండి, దళితుల పెన్షన్లు తీయకండి అంటూ బాధితులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం అందిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పినా నేటికీ అందించలేదని తక్షణమే ఒక్కొక్క ఇంటికి 25 వేల రూపాయలు వరద బాధితులకు సహాయం అందించాలని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలోచర్మ కార్మికుల, డప్పు కళాకారుల పెన్షన్లను తీసివేసి బలహీన వర్గాల పొట్టగొట్టడం దారుణం అన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జలదీశ్వర స్వామివారి ఆదాయం రూ.93,552లు

**ఘంటసాల, మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా ఘంటసాల మండలం ఘంటసాల గ్రామంలో ఉన్న శ్రీ జలదీశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామి వారి హుండీని బందరు డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ యార్లగడ్డ వాసు మాట్లాడుతూ జలదీశ్వర స్వామి ఆలయ హుండీలోని నగదును లెక్కించగా ఆరు నెలలకు గాను రూ.93,552లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గొర్రెపాటి వెంకట రామకృష్ణ (ట్రస్టీ), అర్చకులు చావలి కృష్ణ కిషోర్, దాలిపర్తి చలపతిరావు, బోయపాటి రామారావు, నారగం నాగమల్లేశ్వరరావు, నవీన్, దేవదాయ శాఖ అధికారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 21న పరిటాలలో గ్రామసభ రీ సర్వేలో తప్పులు ఉంటే రైతులు అర్జీలు సమర్పించాలి



**కంచికచర్ల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన పరిటాల గ్రామపంచాయతీ కార్యాలయం లో గ్రామసభ నిర్వహించటం జరుగుతుందని తహసిల్దార్ పి జాహ్నవి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గతంలో పరిటాల లో జరిగిన రిసర్వేలో రైతులు యొక్క భూమి విస్తరణలో ఏమైనా తేడాలు ఉన్న సరిహద్దు తేడాలు ఉన్న 21వ తారీకు జరగబోయే గ్రామ సభలో రైతులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించుకోవలసినదిగా తెలిపారు. రైతులు ఇచ్చిన అర్జీలపై సదరు రిసర్వేకి సంబంధించిన సర్వేయర్లతో సమస్యలు పరిష్కరించబడతాయని ఆమె స్పష్టం చేశారు. గతంలో జరిగిన రిసర్వేలో ఎటువంటి అవక తవకలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ గ్రామసభను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సూచించారు. ఈ గ్రామ సభకు మండల సర్వేలు సంబంధిత అధికారులు పాల్గొంటారన్నారు.

# గ్రామీణ అభివృద్దే దేశ అభివృద్ధి

**భావదేవరపల్లిలో పల్లె పండుగ**

**రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**







**నాగాయలంక, మేజర్ న్యూస్ :** గ్రామీణ అభివృద్దే దేశ అభివృద్ధి అనే ఆలోచనతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం నాగాయలంక మండలం భావదేవరపల్లిలో పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.65 లక్షల ఇరవై వేలతో 1,970 మీటర్లు పొడవైన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. పల్లె పండుగ అభివృద్ధి పనుల బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరల్డ్ బ్యాంకు, ఆసియా బ్యాంకు సహకారంతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇసుక కొరత పూర్తిగా తీరిపోయిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అస్థవ్యస్థంగా మారిన ఇరిగేషన్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు నిధులు సమకూర్చుకుని రైతుల సమస్యలు పరిష్కారం చేసి నియోజకవర్గ రైతులకు మేలు చేస్తామన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగక అనేక ఇబ్బందులు పడిన గ్రామాలకు కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయన్నారు. కేవలం వంద రోజుల్లోనే ప్రతి పల్లెలో పండుగ వాతావరణం వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఎంపీడీఓ సీతారామ్ కుమార్, ఈఓఆర్డీ అప్పల నరసమ్మ, ఏఈ వాసుదేవరావు, పంచాయతీ కార్యదర్శి పీ.మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ నల్లూరి శ్రీనివాసరావు, నాయకులు చందు పూర్ణచంద్రరావు, పరిశే సత్యనారాయణ, కొప్పుల సుబ్బారావు, మత్తి నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలు



**ఈలప్రోలులో రూ.30 లక్షలతో మౌలిక వసతులు**

**సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలు రూపొందించినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలులో పల్లెపండుగ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామంలో 320 మీటర్ల పొడవునా 2 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షల అంచనా వ్యయంతో శాసనసభ్యులు కృష్ణప్రసాదు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగానే జనవరి నెలలో తల్లికి వందనం, మార్చి నెలలో అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబు కే సాధ్యమన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరిపాలనకు అర్హుడు కాదు

**అప్పులు తేవడం బటన్ నొక్కడమే జగన్‌కు తెలుసు**

**సీఎం చంద్రబాబు సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తారు**

**మండలంలో 57 రహదారులు అభివృద్ధి 5.20 కోట్లతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం, మూలపాడు గ్రామంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం దాములూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూమాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఏమాత్రం అర్హుడు కాదని, కేవలం అప్పులు తీసుకువచ్చి బటన్ నొక్కడం మాత్రమే అతనికి తెలుసని వసంత వెంకట కృష్ణప్రసాదు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఏపీకి పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు.సీఎం చంద్రబాబు టీడీపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఏపీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘమైన చర్చలు జరిపి అందరికి వివరణ ఇచ్చారని వెల్లడించారు. ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలనందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.గత ప్రభుత్వ పాలనలో అప్పటి సీఎం జగన్ కేవలం 15 నిమిషాల మాత్రమే ఎమ్మెల్యేల సమావేశంలో ప్రసంగించి వెళ్లిపోయేవారన్నారు. కానీ సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా దాదాపు 7 గంటల సమయం పాటు అందరితో మాట్లాడారన్నారు. జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు రహదారి అభివృద్ధి పనులు, కందులపాడు నుంచి నాగులూరు వరకు విస్తరణతో కూడిన రహదారి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఆగిన అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.వరద విపత్తు సాయం బాధితు కుటుంబాలు అందరికీ విడుదల చేశామన్నారు. రైతులకు కూడా పంట నష్టపరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. నెల రోజుల వ్యవధిలోనే వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్నట్లు పేర్కొన్నారు.జనరంజకంగా పరిపాలిస్తున్న సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

**నాగాయలంక, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు దూప దీప నైవేద్యాలు, పూజారులకు ఇచ్చే వేతనాలను పెంపుచేస్తుందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం నాగాయలంక పుష్కర ఘాట్ వద్ద రిమాల వారిపాలెం సాయిబాబా, అంకాలమ్మ తల్లిల గుడులకు జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షుడు చెన్ను రంగారావు స్నేహితుడు ప్రవాస భారతీయుడు వరద శ్రీనివాసరావు, అరుణ దంపతుల కుమారులు భార్గవ్, వైభావ్ లో జన్మదినం పురస్కరించుకుని అందించిన ఒక లక్ష వెయ్యి రూపాయల ఆర్థిక సాయం బుద్ధ ప్రసాద్ కమిటీ సభ్యులు వాడపల్లి వాసు, కైతెపల్లి రామకృష్ణ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, లకనం నాగాంజనేయులు, చెన్ను రంగారావు, కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తేజ డివిఆర్ కళాశాల విద్యార్థుల కలిసి ర్యాలీ






**నందిగామ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తేజ డి.వి.ఆర్. జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు " వాక్ ఫర్ ఫ్రీడమ్ " అను కార్య క్రమంలో భాగంగా ఆరాధ్య ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు.మహిళల అక్రమ రవాణా అనే అంశంపై విద్యార్థినిలకు సంఘ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ విషయమై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకార భారతి అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ కార్యక్ర మంలో ఆరాధ్య ఉమెన్ సొసైటీ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, సహకార భారతి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.జానకి దేవి, తక్కెళ్ళపాడు గ్రామ మాజీ ఎంపీపీ.,డి. రామచంద్ర రావు, స్నేహ క్లబ్ గవర్నర్ కె.కుమార్, ఫోరం ఫర్ ఫ్రీడమ్ ఫైటర్ కె. హనుమంతురావు, కుమారి, తేజ డివిఆర్. కళాశాల ప్రిన్సిపాల్ వలి, కళాశాల యాజమాన్యం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో మండల తెలుగుదేశం నాయకులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మునగపాడు గ్రామ పంచాయితీలో పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమములో భాగముగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం గా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపుమేరకు సీసీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య), ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ తో కలిసి పాల్గొన్న మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ మునగపాడు గ్రామ సీనియర్ నాయకులు యన్నం జనార్దన్ రెడ్డి,రామిశెట్టి శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమములో ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ నేతకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు పరామర్శ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోయినపల్లి సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈలప్రోలు గ్రామంలో వారి నివాసానికి విచ్చేసి సాంబయ్యని పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ నగదు చెల్లింపులపై జాగ్రత్త అవసరం



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఫోన్ పే, గూగుల్ పే, పేటియం, అమెజాన్ తదితర యూపీఐ డిజిటల్ నగదు చెల్లింపులపై జాగ్రత్త అవసరమని బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ అన్నారు. నకిలీ చెల్లింపులు చేసి నోటిఫికేషన్ చూపించి మీ బ్యాంక్ ఖాతాకు నగదు జమ అయినట్టు నమ్మిస్తున్నారన్నారు. మీ అకౌంట్లోకి నగదు జమ అయిన తర్వాతే ఆ చెల్లింపులను ధ్రువీకరించాలని సూచించారు. ఏదైనా సైబర్ క్రైమ్ ఫిర్యాదు కొరకు1930 నెంబరుకు డయల్ చేసి ఆశ్రయించాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మృతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆడ శిశువుకు జన్మనిచ్చిన మహిళ మరుసటి రోజు ఆరోగ్యం విషమించడంతో మృతి చెందింది. కృష్ణా జిల్లా కలి దిండి మండలానికి చెందిన 24సంవత్సరాల అరవ దుర్గా మల్లీశ్వరి ప్రసవం కోసం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిక, నిన్న సాయంత్రం ఆపరేషన్ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది.రాత్రి సుమారు నాలుగు గంటల నుండి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి. చెందినది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓట్లు నమోదు చేయించుకోవలసిన పట్టభద్రులకు దరఖాస్తులు అందచేసేందుకు, దరఖాస్తుల సేకరణకు ప్రత్యేక శిబిరాన్ని కూటమి నాయకులు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓట్లు నమోదు చేయించుకోవాల్సిన పట్టభద్రులు ఆఫ్ లైన్, ఆన్లైన్ విధానాలు వినియోగించుకొని ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, కూటమి నాయకులు గుడివాక శివరావు బచ్చు శ్రీహరి, పూతబోయిన కరుణకుమార్, కమతం నరేష్, కొల్లూరి వాసు, కొల్లూరి ఇమ్మానియేల్, పాలేపు వెంకటేశ్వరరావు, కమ్మిలి సాయి భార్గవ పాల్గొన్నారు.

# ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదు





### అభివృద్ధి చేయాల్సిన సమయం

### గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామంలో 40 లక్షల వ్యయం తో 600 మీటర్ల సీసీ రోడ్డు కు, బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో రూ.72 లక్షల వ్యయంతో మూడు సిసి రోడ్లకు, మడిచర్ల గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు, బిలనపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో 220 మీటర్ల సిసి రోడ్డుకు, కొత్తపల్లి గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్ల కు, మల్లవల్లి గ్రామంలో రూ.34.5 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు, రామన్నగూడెం లో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు, రేమల్లె గ్రామంలో రూ.44 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు, ఎస్ఎన్ పురం లో రూ.4 లక్షల వ్యయంతో ఒక సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే యార్లగడ్డ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలన కు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ పాలన కు చాలా తేడా ఉందనీ అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి నీ గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో బటన్లు నొక్కేందుకే పరిమితమైందని విమర్శించారు. గత పాలకుల అసమర్ధ పాలన కారణం గా రాష్ట్రం అణగారిన ఆంధ్రప్రదేశ్ గా మారిందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రామవరప్పాడు, ఎనికెపాడు ల వద్ద వంతెన నిర్మాణాలకు డిపియర్‌లు ముఖ్యమంత్రికి ఇచ్చినట్లు వెల్లడించారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానం కు సంబంధించి టీడీపీ ప్రభుత్వం శాంక్షన్ చేసిన గత ప్రభుత్వం లో కార్య రూపం దాల్చని పరిస్థితి నెలకొందని చెప్పారు. గత పాలకుల తప్పిదాల వల్లే సమస్యలు వస్తున్నాయనీ అన్నారు. రానున్న రోజుల్లో మల్లవల్లి పారిశ్రామిక వాడ పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగనుందనీ...426 మంది పారిశ్రామిక వేత్తలకు పాత ధరకే ప్రభుత్వం భూములు కేటాయించారనీ పేర్కొన్నారు. 18 నుండి 24 నెలల్లో పరిశ్రమ స్థాపించకపోతే ఇచ్చిన భూములను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలో అశోక్ లేలాండ్ కంపెనీ ప్రారంభం అవునందనీ, యువత కు పెద్ద స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మోడల్ నియోజక వర్గం గా గన్నవరం నియోజకవర్గాన్ని చేసి తీరుతా పునరుద్ఘాటించారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదనీ....అభివృద్ధి చేయాల్సిన సమయం అని స్పటం చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, నియోజకవర్గ పరిశీలకులు వడ్రాని హరిబాబు, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, పుట్ట సురేష్, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కళ్యాణి, చిరుమల్లిళ్ళ సూర్యం, దేవినేని సత్యనారాయణ, మోటూరు శ్రీనివాసరావు, పిటికీటి రాంబాబు, దుర్గారావు, ఇశ్రాయేలు, ఆవిర్నేని సోమేశ్వరరావు, రాంబాబు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కృష్ణాజి, ధర్మరాజు, కృష్ణారావు శ్రీనివాసరావు,మందాడ ప్రసాద్, రంగమణి, మొవ్వ వేణుగోపాల్ తుమ్మల దశరథ రామయ్య బెజవాడ వెంకట కృష్ణారావు, శ్రీనివాసరావు, విజయానంద్ కలపాల రాధాకృష్ణ, సుధాకర్ కలపాల కుమార్, కొనకళ్ళ దుర్గారావు, భవాని శంకర్, కాజా సురేష్, బాణామతుల శ్రీనివాసరావు, కూటమినేతలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం, జయంతి, చౌటపల్లిలో పల్లె పండుగ

### పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

### గ్రామాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** పంచాయతీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెంది, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగై, ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పెద్దాపురం, జయంతి, చౌటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. పెద్దాపురంలో 30 లక్షలు జయంతిలో 50 లక్షలు చౌటపల్లి లో 20 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమాలకు అధికారులు కూటమినేతలతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ ఎమ్మెల్యే సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలోనే పల్లెల అభివృద్ధికి చంద్రన్న బాట ద్వారా అనేక రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వానికి బాధ్యతలు వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలలో మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామపంచాయతీల అభివృద్ధికి



రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనంతరం వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన గ్రామ సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్యను కూటమి నేతలతో కలిసి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు

# మంచి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నా

### నందివాడ మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**నందివాడ మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గంలోని మారుమూల గ్రామానికి సైతం అభివృద్ధి ఫలాలను తీసు కెలుతూ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి 8 గం"వరకు ఎమ్మె ల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తమరిశ, దండిగా నపూడి, అనమనపూడి, పోలుకొండ, రుద్రపాక,పలు గ్రామాల్లో రాము పర్యటించారు. గ్రామ గ్రామాన ఎమ్మెల్యే రాము, కూటమి నేతలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన ప్రజలతో మాట్లాడారు.ప్రజల మంచి కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోవు రోజుల్లో మండలంలో చేయనున్న అభివృద్ధి పనుల వివరాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా తమిరిశ గ్రామంలో రూ.39.60 లక్షలు,దండిగాన పూడిలో రూ.10లక్షలు, అనమనపూడిలో రూ.9.09 లక్షలు,పోలుకొండలో రూ.35లక్షలు, రుద్రపా కలో రూ.30లక్షలతో, మొత్తం రూ.1.23 కోట్ల నిధులతో సిసి రోడ్లు నిర్మాణ పనులకు కూటమి నేతలతో కలిసి రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థా పనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని ఆదివారం ఉదయం ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తుల పనులను ప్రారంభిస్తామన్నారు. రోడ్లు నీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి జరిగే కార్యక్రమాల్లో ప్రజల కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్ మోహన్ రావు,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసి రావు, ఎంపీడీవో మలిశ్వరి, పంచాయతీరాజ్ డిఇ రవి, ఏఈ సూరిబాబు, మండల టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు,చాట్రగడ్డ రవి ఆరికె పూడి రామశాస్త్రిలు,కొల్లి పెదబాబు, ఏసుపాదం, తమిరిశ టిడిపి నాయకులు తోట నాగరాజు,పిల్ల సాల్మన్ రాజు,మద్దాల కరుణాకర రావు, తోట వెంకటే శ్వరరావు,అర్జున రావు,కంచర్ల సుధాకర్,ఇస్సాకు, ఎల్వీఆర్, తోట రవి, దండిగానపూడి నాయకులు జగన్మోహన్రావు, నాగరాజు, గ్రేస్అమ్మ, సుధారాణి, దాసరి ఇస్రాయేలు, లేళ్ల కోటేశ్వరరావు,మామిడిపల్లి దాసు అనమంపూడి గ్రామ నాయకులు అరసమిల్లు వెంకట కృష్ణారావు,తిరుమలశెట్టి సుబ్రమణ్యం,అన్నపరెడ్డి తిరుమలరెడ్డి, మోటూరు సురేష్,పోలుకొండ శేషయ్య పొలుకొండ నేతలు సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ,మాజీ సర్పంచ్ బొర్రా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, తాతినేని బుజ్జిబాబు,వడ్లమూడి సుధాకర్, లక్ష్మీపురపు శ్రీనివాసరావు.,పర్వతనేని చిట్టిబాబు రుద్రపాక గ్రామ టిడిపి నాయకులు, సర్పంచ్ జంగం రాజు, జాస్తి సూరిబాబు,రాయుడు ధర్మ పాల్ నానరావు, నందివాడ మండల పరిధిలోని టిడిపి నాయకులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జీవితాలు పాడు చేసుకోవద్దు





(మొదటిపేజీ తరువాయి)

భావాలు పట్ల యువతకు అవగాహన కల్పించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళలు వృద్ధు లకు చట్టాల గురించి అవగాహన కల్పించడం, ప్రభుత్వ ద్వారా వివిధ వర్గాలకు అమలు అయ్యే సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో 600 నుంచి 700 వరకు మాదక దవ్యాలకు సంబంధించిన కేసులే ఉన్నాయన్నారు. మాదకద్రవ్యాల ప్రభావం ఇంజనీరింగ్ విద్యార్థులపై ఉందని, ఇది నెమ్మదిగా పాఠశాల స్థాయికి విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబాలలో పిల్లల సంరక్షణ సరిగా లేక చెడు అలవాట్లకు లోనై సినిమాలు, చెడు స్నేహాలు, ప్రేమ వ్యవహారాలు వల్ల మాదకద్రవ్యాల బారిన పడుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల స్నేహపూర్వకగంగా మెలిగి వారికి మంచి ప్రవర్తన అలవాట్లను నేర్పించాలని జిల్లా జడ్జి సూచించారు. జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి జస్టిస్ చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ సమాజంలో మార్పు గ్రామాల నుంచి మొదలు కావాలని చట్టాల పట్ల మరింత అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో పరివర్తన రావాలని అన్నారు. ఇటీవల మా జిల్లాలో మాదక ద్రవ్యాల కేసులు అధికంగా వస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ న్యాయస్థానాల్లో వివాద సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఈ న్యాయ సేవా శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సంస్థ ద్వారా సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ యాక్ట్ క్రింద రక్షణ పొందవచ్చున్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు గురించి వివరించారు. గత జులై ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలతో మహిళలు ఎంతో పరిరక్షణ పొంది అంశాలు ఉన్నాయన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఆరు నూతన తరహా న్యాయ సేవా శిబిరాలు నిర్వహించడం జరిగిందని, ఈ శిబిరాల్లో వివిధ ప్రభుత్వ పథకాలు కింద లబ్ధిదారులకు 232 కోట్ల రూపాయల విలువచేసే ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. లోక్ అదాలత్ ద్వారా1,00,442 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి రాజన్ ఉదయ్ ప్రకాష్ వయోవృద్ధులకు న్యాయ సేవలు గురించి వివరించారు. ఈ శిబిరంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, అడిషనల్ డిఎండిహెచ్వో డాక్టర్ ఎ వెంకట్రావు, ఉయ్యూరు ఆర్డిఓ షారోన్, తహసిల్దార్ మస్తాన్ ఎంపీడీవో జే. విమలాదేవి, పలువురు అధికారులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిడ్స్ విద్యార్థులకు లాప్టాప్స్ పంపిణీ చేశారు అలాగే గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## పాగోలులో పల్లె పండుగ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి భూమిపూజ జరిగింది. రూ.20లక్షల నిధులతో పంచాయతీ పరిధిలో మూడు రహదా రులను నిర్మించనున్నారు. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్ల నిర్మాణానికి పూజలు చేశారు. తోలుత ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాసరావు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఎంపీటీసీ మేకా సత్యనారా యణ ప్రసాద్(బంగారుబాబు), టీడీపీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మేకా వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి పిట్టు రాంబాబు, మంగలాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, టీడీపీ నేతలు వీర్ల మధుసూదనరావు, మల్లంపల్లి శివరామ కృష్ణ మేక పెద్దబ్బాయ్, మేకా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నుండి రూ.10 లక్షల అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం 48 డివిజన్ సం బంధించిన పుప్పాల సూరిబాబు లివర్ మార్పిడి గాను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10 లక్షల రూపాయలు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అందచేసారు.

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రదర్శనమే పండుగలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం గా పండుగలు నిలుస్తాయని ఎంపిపి తుంగల సుమతి అన్నారు. స్థానిక ఎస్వీఎల్ క్రాంతి కళాశాలలో శనివారం అట్లతద్ది వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోడలు మండలి సాయి సుప్రియ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేయగా విద్యార్థినిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళ ప్రజా ప్రతినిధులతో విద్యార్థినిలు, అతిథులు ఊయల ఊగి సందడి చేశారు. చిన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో అట్లతద్ది సరదా సంఘటనలను విద్యార్థులతో పంచుకున్నారు ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, దుర్గ గుడి డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, మాజీ ఎంపీపీ, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, టీడీపీ నాయకురాలు యాసం లంకమ్మ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి







ప్రధాన ఉపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి

## శ్రీ చైతన్య పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు నిర్వహణ



**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో స్పోర్ట్స్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా హెల్దీ ఇండియా భాగంగా అమారావతి కంటి పరీక్షలు ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకొనుటకు అవగాహన కల్పించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ సర్వేంద్రియాణాం నయనం ప్రధానం, ఆరోగ్యమే మహా భాగ్యం అని ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పిల్లలకు తెలియజేశారు. కనుక అందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. పిల్లలందరికీ కంటి పరీక్షలు ఎంతో దిగ్విజయంగా పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో అమరావతి కంటి ఆసుపత్రి డాక్టర్ నాదెళ్ళ వేణు, డాక్టర్ కేతినేని సైలజా సహకారంతో ఈ కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందికి కంటి పరీక్షలు ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ అన్ని అవయవాలలో కన్ను అతి ప్రాధానమైనది అని, కాబట్టి అతి జాగ్రత్తగా కాపాడుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

### ఏపీహెచ్ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్

# గౌరవ అధ్యక్షులుగా రెంటపల్లి శ్యామ్



**ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ :** ఏపీహెచ్ ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ రిజిస్టర్ నెంబర్ కె- 390 యూనియన్ సభ్యులు వారి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్ ని నియమించుకోవడం జరిగింది. ఏపిహెచ్ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు పల్లా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి దాసు, ప్రధాన కార్యదర్శి పివిడి భానుప్రసాద్, జాయింట్ సెక్రటరీ -1 రామపురి నారాయణరావు, జాయింట్ సెక్రెటరీ - 2 పి. ప్రసాదరావు, ట్రెజరర్ ఎన్.వి.ఆర్ ప్రసాద్, కమిటీ సభ్యులు వేల్పూరి రామారావు, పోతురాజు రమేష్, రవి కిరణ్ తదితరులు రెంటపల్లి శ్యామ్‌ని కలిసి చర్చించి టిఎన్టియుసిలో అనుబంధంగా కొనసాగుతామని, ఏపిహెచ్ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్‌కి గౌరవ అధ్యక్షుడిగా ఉండవలసిందిగా వారికి సహాయ సహకారాలు అందించ వలసినదిగా కోరుతూ వారి యూనియన్ అంగీకర పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెంటపల్లి శ్యామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కార్మికులకు మంచి రోజులు వచ్చాయని, కార్మికుల భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు.

ఏపిహెచ్ఎంఈఎల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు, మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు (ఎమ్మెల్యే), విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (ఎం పీ), స్థానిక నాయకుల సహాయ సహకారాలతో పరిష్కరించుకుందామని, మా టి ఎన్ టి యు సి నాయకత్వం మీకు ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇస్తూ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పళ్లెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వ్యవస్థను పునర్వ్యవస్థీకరణకు కృషి





**నాగాయలంక, మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో కుంటుపడిన గ్రామీణ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం నాగాయలంకలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పురస్కరించుకొని నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రగతికి తమ ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. గత వైసీపీ పాలనలో నిధులు, విధులు ఇవ్వకుండా మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేశారన్నారు. తమ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ద్వారా అందుబాటులో ఉన్న ఇసుకను ఎడ్ల బళ్ళు, ట్రాక్టర్ల ద్వారా తెచ్చుకునే అవకాశం కల్పించారని, తద్వారా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, టీడీపీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), సర్పంచ్ కైతేపల్లి అంకాలు, ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నానీ), టీడీపీ, జనసేన నాయకులు వర్రె రాంబాబు, లకనం నాగాంజనేయులు, భోగాది శివ విష్ణువర్ధన్, బండ్రెడ్డి మల్లికార్జునరావు, బండ్రెడ్డి హరి, బోనం పాపారావు, లంకే శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో పని చేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా హోంగార్డ్ బడుగు నాగరాజు, మోతుకూరి వీర రాఘవయ్య విజయవాడ నగర హోంగార్డు యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించినారు. మరణించిన హోంగార్డులు నాగరాజు, వీర రాఘవయ్యల కుటుంబాలకి ఆర్థిక సహాయంగా ఒకొక్కరికి రూ. 5 లక్షల నగదు చెక్కులను శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు చేతులమీదుగా నాగరాజు భార్య దుర్గా భవానికి, వీర రాఘ వయ్య భార్య కొండమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్.సి.సి 'ఏ' సర్టిఫికెట్స్ అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మూలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి శిక్షణను విజయవంతంగా విద్యార్థినీ, విద్యార్థులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పూర్తి చేసుకున్నారు. నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి) 'ఏ' ధ్రువీకరణ పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎన్.సి.సి క్యాడెట్లను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిక్షణ స్ఫూర్తితో దేశానికి సేవలు అందించాలన్నారు. వారు ఉజ్వల భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎన్.సి.సి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం ద్వారా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, విస్తృత అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. శనివారం పంచాయతీరాజ్ శాఖ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేఐ సుధాకర్ గౌడ్ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని సిసి రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఈఈ సుధాకర్ గౌడ్ ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999